TENDER NOTICE

Tender for Re-Painting of high rise Building. Tender Doc No: **MHJFOMMACSL/2024/Painting/001. My Home Jewel Flat Owners Maintenance Mutually Aided Cooperative Society Limited (MHJFOMMASCL), Madinaguda, Hyderabad-500049** invites sealed tender Two BID System for the following:
Surface preparation, exterior painting of 14 blocks, Club House, water tank and Central Park Building, interior painting of Corridors, Central Park Building, Enamel painting of Railing and ladders.
Cost of Tender Doc. **Rs 7500.** Sale of Document from **01.06.2024** between **9 AM to 5 PM.** Tech. Bid Opening on **22.06.2024 at 3PM.** For all the relevant information refer Tender Doc and please visit Admin OfficeMHJFOMMASCL.
FOR MHJFOMMASCL, Contact: **9553746644**

PUBLIC NOTICE
DOCUMENT LOST

The General Public is hereby informed that my client SRINIVAS TIWARI, S/o. Late Jagdish Prasad Tiwari, R/o. 3-4-103/1/D, Radhakrishna Nagar, Hyderguda, Attapur, KV Rangareddy, Telangana 500048 Mobile No. 9440676536, lost the Original of Sale Deed dated 30-06-1986, bearing document No.315 of 1986, Book-I, Volume -1344, pages 394 to 399 registered at Sub-Registrar, R.O. Hyderabad, in respect of H. No. 5-1-155, admeasuring 270.0 Square yards, situated at Jambagh, Hyderabad executed in favour of Smt. Rameshwari Bai W/o. Jagdish Prasad while he was going from his shop Sri Guru Agencies, at P. No.15-8-338/B, Feelkhana, Hyderabad to Attapur on 26/05/2024 at about 3pm. If any person who finds the said document is requested to return the same to the under signed or to my client at his address for which kind act he / she will be suitably rewarded.

SURESH UPADHYAY, B.Com. LL. B.
Advocate
1-1-651/8 -12, 2nd floor, Gandhinagar,
Hyderabad-500080
Mobile No. : 9441256464

केनरा बैंक **కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగసంస్థ) सिंडिकेट Syndicate
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సెంట్రమ్ బిల్డింగ్, 2వ అంతస్తు, గోకుల్ రోడ్
హుబ్బళ్లి-580030. టెలిఫోన్: 0836-2239410,
ఇ-మెయిల్ :cb7261@canarabank.com

Ref: CB/ARMB/HUB/F.No.24/2024-25/DK

చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) &9 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర/ స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్, కలబురగి మెయిన్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, **రుణగ్రహీత/హామీదారు (1) M/s. మానసాదేవి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఆఫీస్: 6-3-855/10/A, 4A, సమాజ్ పతిజీ అపార్ట్‌మెంట్స్, నీరజ్ పబ్లిక్ స్కూల్ లేన్ దగ్గర, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ **మరియు హామీదారులు:** 1) **శ్రీ విష్ణు దత్త్‌గుప్తా, డైరెక్టర్,** 2) **శ్రీ అజయ్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్,** 3) **శ్రీ విశేష్ గుప్తా, డైరెక్టర్,** 4) **శ్రీమతి కరుణ అగర్వాల్, డైరెక్టర్,** 5) **శ్రీమతి ఆషా గుప్తా నుండి కెనరాబ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లికు ఉన్న బకాయి రూ. 6,84,25,043/- (ఆరు కోట్ల ఎనభై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల నలభై మూడు రూపాయలు మాత్రమే) ప్లస్ 01-05-2024 నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు/చార్జీలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 21-06-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చర మరియు స్థిర ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

16188.00 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి, గ్రామం కేసరటగి హోబ్లి కసబ తాలుకా గుల్బర్గా జిల్లా గుల్బర్గా పరిధిలో నందూర్ కేసరటగి ఇండస్ట్రియల్ ఏరియాలో సర్వే నం. 61లో ప్లాట్ నం. 198/Aలో భూమి మరియు భవనం మొత్తం. **సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 198/B, పడమర: 18.00m వెడల్పు KIADB రోడ్, ఉత్తరం: ప్లాట్ నం. 211, దక్షిణం: 30 మీటర్ల వెడల్పు PWD రోడ్.**

రిజర్వు ధర: 398.00 లక్షలు, బయానా (EMD) : 39.80 లక్షలు
బయానా డిపాజిట్‌కు చివరి తేది: 20-06-2024న సా. 4.00 గం. వరకు

ఆస్తిపై బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన **'ఇ-వేలం'** లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: **చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, ఫోన్ నం.** (9480696809, 9874084535, 7903600526 & 9008223722)
తేది: 30-05-2024 — **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**

అవినీతి అధికారులపై ఏసీబీ పంజా!

- వరుసగా పోలీసులపై ఏసీబీకి ఫిర్యాదులు
- తెల్లారేసరికి పట్టేస్తున్న ఏసీబీ
- ఏసీపీలు, సీఐ, ఎస్సైలు అరెస్ట్
- అవినీతి అధికారుల్లో వణుకు
- వస్తున్న ఫిర్యాదులు తక్కువే..!
- లంచం అడిగితే ఏసీబీని సంప్రదించండి

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ)/చర్లపల్లి: ఠాణాలకు వచ్చే వారిని జలగలా పీల్చే అవినీతి అధికారులపై ఏసీబీ పంజా విసురుతోంది. బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలంటూ ప్రజల్లో ధైర్యం నింపుతుండటంతో పచ్చనోటు లేనిదే పనిచేయని అవినీతి పోలీసు అధికారులపై బాధితులు స్వేచ్ఛగా ఏసీబీకి ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో అవినీతి అధికారులపై వరుస దాడులు జరుగుతున్నాయి. ట్రై పోలీస్ కమిషనరేట్లలో అవినీతి అక్రమాలకు పాల్పడే కొందరు అధికారులకు ఉన్నతాధికారుల మద్దతు కూడా ఉండటంతో యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా.. రాచకొండ కమిషనరేట్‌లోని కుషాయిగూడ ఠాణాలో పనిచేస్తున్న ఎస్సై షేక్‌షఫీ స్థానికుడైన ఉపేందర్ ద్వారా రూ. 3 లక్ష లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డాడు. ఈ లంచం డబ్బుల్లో ఇన్‌స్పెక్టర్ వీరస్వామికి కూడా వాటా ఉండటంతో ముగ్గురిని ఏసీబీ అరెస్టు చేసింది. భూ తగాదాలు, కేసుల మాఫీలు, అరెస్ట్ చేయకుండా ఉండేందుకు భారీ ఎత్తున కొందరు పోలీసులు లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఠాణాల పరిధిలో జరిగే అవినీతి అక్రమాల్లో కిందిస్థాయి వారికి కొందరు బాస్‌ల ఆశీస్సులు కూడా ఉంటున్నట్లు విమర్శలున్నాయి. ఠాణాల పరిధిలో ఏమి జరుగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు రిపోర్టు చేయాల్సిన స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) కూడా కొన్ని చోట్ల స్థానిక పోలీసులతో మిలాఖత్ అవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. కిందిస్థాయిలో జరుగుతున్న విషయాలు కొందరు అధికారులకు తెలిసినా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మరికొందరు కిందిస్థాయిలో ఉండే అధికారుల నుంచి తమ వాటాలు సైతం తీసుకుంటున్నారని తెలిసింది. ఇంకా కొందరికి కిందిస్థాయిలో జరిగే వ్యవహారాలపై అవగాహన లేకపోవడంతో పోలీస్‌స్టేషన్ల స్థాయిలో అవినీతి అక్రమాలు చేయడంలో కొందరు ఆరితేరిపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలాఉండగా.. కొందరు అవినీతి అధికారులు తమను ఎవరు చూడటం లేదనే ధీమాలో ఉన్నారు. అవినీతికి పాల్పడితే ఎప్పుడో ఓసారి దొరికిపోవడం ఖాయమనే విషయం గుర్తించుకోవాలని ఏసీబీ అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ట్రై కమిషనరేట్‌లో నమోదైన ఏసీబీ కేసులు..

- సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు అవినీతి అక్రమాలు హద్దు మీరడంతో ఏసీబీ ఆయన ఇంటిపై దాడి చేసింది. భారీ ఎత్తున అవినీతి సొమ్ముతో కూడబెట్టిన ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సాహితీ ఇన్‌ఫ్రా కేసు దర్యాప్తు చేస్తూ.. అందులో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలు రావడంతో ఏసీబీ ఈ దాడులు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉండటంతో అతడిని అరెస్టు చేశారు.
- మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక భూ వివాదంలో జోక్యం చేసుకున్న ఎస్సై సైదులు, వివాదాన్ని సెటిల్ చేసేందుకు బాధితుడి వద్ద నుంచి రూ.10 వేలు లంచంగా తీసుకుంటూ ఇటీవల ఏసీబీకి దొరికిపోయాడు.
- మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై రంజిత్.. ఒక కేసులో నిందితుడిని అరెస్టు చేయకుండా ఉండేలా, ఆ విషయాన్ని సెటిల్ చేసేందుకు ఒప్పందం చేసుకున్నాడు. ఇందుకు రూ.50 వేలు లంచంగా డిమాండ్ చేసి.. రూ. 30వేలు స్టేషన్ రైటర్ విక్రం ద్వారా తీసుకున్నాడు. దీనిపై ఏసీబీకి ఫిర్యాదు రావడంతో ఇద్దరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని, అరెస్టు చేశారు.
- చైతన్యపురి ఠాణాలో పనిచేసే ఇద్దరు కోర్టు కానిస్టేబుళ్లు జనవరి నెలలో ఏసీబీకి దొరికిపోయారు. ఒకే కేసు విషయంలో వారెంట్ ఎగ్జిక్యూట్ చేయకుండా, కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేయకుండా ఉండాలంటే డబ్బు కావాలంటూ బ్లాక్ మెయిలింగ్‌కు దిగారు. కానిస్టేబుళ్ల వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదులందడంతో జనవరి నెలలో వారిద్దరిని అరెస్టు చేశారు.

శివారుల్లో సివిల్ తగాదాలు..!

సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఎక్కువ కేసులు భూ తగాదాల వివాదాలకు సంబంధించినవే ఉంటాయి. భూ తగాదాలను పరిష్కరించడంలో పోలీసులు రెవెన్యూ శాఖకు లేఖలు రాసి, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే అవకాశాలుంటాయి. డాక్యుమెంట్‌లో ఒక సర్వే నంబర్ ఉంటే, పొజిషన్‌లో మరో నంబర్‌లో ఉంటుంది. ఇలాంటి సమస్యలపై రెవెన్యూ అధికారులకు లేఖ రాసి.. సర్వే చేసి రిపోర్టు తెప్పించుకొని సమస్యను ఈజీగానే పరిష్కరించవచ్చు. కానీ, పోలీసులు ఆ పని చేయరు. సమస్యను పెద్దగా చేస్తూ అందినకాడికి దండుకుంటారు. మరికొందరు 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇవ్వాల్సిన చోట.. లంచాలు తీసుకొని వారికి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇంకా కొందరు ఆయా కేసుల్లో అరెస్టయిన తరువాత నిందితులతో మిలాఖత్ అవుతున్నారు. చార్జిషీట్ మామూలుగా రాస్తాం.. మాకేమిస్తావంటూ.. అవకాశాన్ని సృష్టించుకొని అందినకాడికి దోచేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారులకు లేదా.. నిందితులకు ఎవరికో ఒకరికి అనుకూలంగా పోలీసులుంటూ లంచాలు తీసుకుంటున్నారు. అయితే, లంచాలకు సంబంధించిన కేసులు ఎప్పుడో ఓసారి మాత్రమే ఏసీబీ వరకు వెళ్తున్నాయి. ఆకస్మిక తనిఖీలు, కేసుల దర్యాప్తులపై ఆరా తీయడంతో పోలీస్‌స్టేషన్లపై మరింత నిఘా పెరగడంతోపాటు అవినీతికి అడ్డుకట్ట పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలంటున్నారు.

ఆ అధికారులు అవినీతిలో దిట్ట

గండిపేటలో అక్రమ సర్వేలతో కోట్లు గడించిన సర్వేయర్

అడ్డగోలు ఎన్వోసీలతో సర్కారు భూములకే ఎసరు పెట్టిన ఇరిగేషన్ ఏఈ

మణికొండ, మే 31: రంగారెడ్డి జిల్లా నీటి పారుదలశాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు శుక్రవారం జరిపిన సోదాల్లో ముగ్గురు ఇంజినీర్లతో పాటు ఓ సర్వేయర్‌ను అరెస్టు చేశారు. మొత్తం రూ. రెండున్నర లక్షలకు అధికారులు ఒప్పందం కుదుర్చుకుని, ముందుగా లక్షన్నర లంచంగా ఇవ్వాలంటూ బాధితుడికి సూచించారు. మరో రూ.40వేలు సర్వేయర్ గణేశ్ డిమాండ్ చేయగా, బాధితుడి ఫిర్యాదు మేరకు సోదాలు చేసిన ఏసీబీ అధికారులు ముగ్గురు ఇంజినీర్లతో పాటు సర్వేయర్‌ను అరెస్టు చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గండిపేట మండల రెవెన్యూ పరిధిలో గత కొన్నాళ్లుగా ఆ అధికారుల అవినీతికి అడ్డూ అదుపులేకుండా పోయింది. నిబంధనలకు విరుద్ధంగా ఎన్వోసీల జారీ చేశారు. ఏకంగా నాలాలపై నిర్మించిన భవనాలకు ఇరిగేషన్ శాఖకు ప్రమేయం లేదంటూ ధ్రువపత్రాలను జారీచేసిన ఘనుడు ఆ శాఖ ఏఈ నిఖేశ్ కుమార్. మరో పక్క మండల సర్వేయర్ గణేశ్ తన డ్యూటీకన్నా అవినీతికే అధిక ప్రాధాన్యతనిచ్చారనే ఆరోపణలున్నాయి. అనేక గ్రామాల్లో సర్వేయర్ తప్పుగా సర్వేలు చేసి అడ్డగోలుగా లంచాలు తీసుకున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇన్నాళ్లకు అవినీతి నిరోధకశాఖ అధికారులు అక్రమార్కులపై దృష్టిపెట్టి పట్టుకోవడంపై గండిపేట మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవినీతి జలగలను పట్టుకోవడం చాలా మంచి సూచికమని స్థానిక ప్రజలు తెలిపారు. మణికొండ మున్సిపాలిటీలోని ఓ నాలా ఎన్వోసీ విషయంలో ఇరిగేషన్ ఏఈ నిఖేశ్‌కుమార్ కోటి రూపాయల లంచం తీసుకున్నట్లు నిర్మాణదారులు ఆరోపించారు.

ఆ అనుమతులపై పునః విచారణ జరపాలి..

నీటిపారుదలశాఖ ఏఈ నిఖేశ్‌కుమార్, మండల సర్వేయర్ గణేశ్ ఇప్పటి వరకు గండిపేట మండలంలో మంజూరు చేసిన అనుమతులపై పునః విచారణ చేపట్టాలని బాధితుడు ఖానాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ డిమాండ్ చేశాడు. ఈ ఇద్దరు అధికారులు అనేక చోట్ల అక్రమదారిలో నీటిపారుదల శాఖలోని నాలాలకు ఎన్వోసీల జారీ చేశారని, సర్వేయర్ గణేశ్ అనేక సర్వే నంబర్లలో అవకతవకలకు పాల్పడి లంచాలు తీసుకున్నాడని తెలిపాడు. ఇలాంటి అధికారుల ఇండ్లు, బంధువుల ఇండ్లపై ఏసీబీ అధికారుల దాడులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రామంతాపూర్‌లో పాలి క్లినిక్ సీజ్

మేడ్చల్, మే 31 : అర్హత, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాలి క్లినిక్‌ను అధికారులు సీజ్ చేశారు. రామంతాపూర్‌లో శ్రీ సాయి క్లినిక్‌ను వైద్య విద్యలో అర్హత లేకున్నా సురేశ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఇది గుర్తించిన రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి వైద్యాధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో చట్టవిరుద్ధంగా ఉన్నతస్థాయి స్టెరాయిడ్, అనస్థిషియా ఇంజెక్షన్లను కలిగి ఉన్నట్టు గుర్తించారు. పడకలు సైతం ఉన్నాయి. మత్తు మందు రోగులకు ఇచ్చే లిన్కోకైన్, డిక్లోఫెనాక్, డిసైక్లోమైన్ వంటి ఎన్ఎస్ఏఐడీలు, ఇంజెక్షన్లు, ఫిరాక్సికామ్ వంటి రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫ్లూరోక్వినోలోన్ యాంటీ బయోటిక్స్ వంటివి ఔషధాలు పాలి క్లినిక్‌లో లభించాయి. పక్కనే ఉన్న సృజన మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ నిర్వాహకులు పాలి క్లినిక్‌కు అవసరమైన అన్ని మందులు, ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నారు. సరైన ఫార్మాసిస్ట్ లేకుండానే మందుల దుకాణాన్ని నిర్వహిస్తున్న విషయం కూడా బయటపడింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ రఘునాథ స్వామి మాట్లాడుతూ.. అల్లోపతి చట్టం- 2010కు వ్యతిరేకంగా నడుస్తున్న పాలి క్లినిక్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు మృతి

శేరిలింగంపల్లి, మే 31: ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఇద్దరు మృతిచెందారు. ఈ గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. గౌలిదొడ్డిలో నివాసముంటూ చదువుకుంటున్న నచ్చిరెడ్డి నవీన్ (22), అతడి స్నేహితుడు హరీశ్ చౌదరి(22) శుక్రవారం తెల్లవారుజామున తమ ద్విచక్ర వాహనంపై గౌలిదొడ్డి నుంచి విప్రో జంక్షన్ వైపు వెళ్తున్నారు. విప్రో చౌరస్తా సమీపంలోకి రాగానే ద్విచక్రవాహనం వేగంగా ఉండటంతో అదుపుతప్పి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొన్నారు. నచ్చిరెడ్డి నవీన్, హరీశ్ తలలకు బలంగా దెబ్బలు తగిలాయి. హాస్పిటల్‌కు తరలించగా, వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నవీన్ సోదరుడి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

దారి దోపిడీ కేసులో ఆరుగురి రిమాండ్

జీడిమెట్ల, మే 31: అర్ధరాత్రి క్యాబ్‌ను అడ్డగించి డ్రైవర్‌పై దాడిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దోచుకున్న కేసులో ఆరుగురు నిందితులను శుక్రవారం జీడిమెట్ల పోలీసులు రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఏసీపీ హన్మంత్ రావు మాట్లాడుతూ.. గురువారం అర్ధరాత్రి డ్రైవర్ అనిల్ తన క్యాబ్‌లో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను హైటెక్ సిటీ మాదాపూర్ నుంచి నెహ్రూనగర్‌కు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో నెహ్రూనగర్ ప్రధాన రహదారికి చేరుకోగానే.. మద్యం మత్తులో ఉన్న మహమ్మద్ మాజీద్, అన్నారం అఖిల్, రాజాసింగ్, కార్తిక్, చందు, చింటు కలిసి క్యాబ్‌ను అడ్డగించారు. డ్రైవర్ అనిల్‌పై బ్లేడ్‌తో దాడి చేయడంతో పాటు వారి వద్ద నుంచి సెల్ ఫోన్, రూ.1000 నగదును లాక్కున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నెహ్రూనగర్‌కు చెందిన ఆరుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

నిషేధిత విత్తనాలు విక్రయిస్తూ.. అరెస్టు

వెయ్యి కిలోల బీటీ-3 విత్తనాలు స్వాధీనం

సిటీబ్యూరో: నిషేధిత విత్తనాలను విక్రయిస్తున్న ముఠాను మహేశ్వరం జోన్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. రాచకొండ సీపీ తరుణ్‌జోషి కథనం ప్రకారం.. బీటీ- 3 విడి విత్తనాలు రైతులకు విక్రయించవద్దని నిబంధనలు ఉన్నాయి. ఈ విత్తనాలపై నిషేధం ఉన్నా.. నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతిలో కొందరు బీటీ-3 విత్తనాలు అమాయకులైన రైతులకు విక్రయిస్తున్నట్లు మహేశ్వరం జోన్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ బృందానికి సమాచారం వచ్చింది. రెండు రోజుల కిందట స్థానికంగా ఫర్టిలైజర్, విత్తనాల వ్యాపారం చేస్తున్న బ్రాహ్మణపల్లికి చెందిన దుగ్గిపుడి మర్రెడ్డి, అల్లం వినోద్, అల్లం మర్రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. వారిచ్చిన సమాచారంతో షాద్‌నగర్‌కు చెందిన యెర్రదొడ్డి నల్లప్‌రెడ్డి సత్యపాల్‌రెడ్డి, కేశంపేట మండలం సుందారపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి మల్లారెడ్డిని కూడా అరెస్టు చేశారు. వారి వద్దనుంచి రూ. 35 లక్షల విలువైన వెయ్యి కిలోల నిషేధిత బీటీ-3 విడి పత్తి విత్తనాలు, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక కారును మడ్గుల్ పోలీసులతో కలిసి స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకకు చెందిన కొండపు నాయుడు ఈ నిషేధిత విత్తనాలను ముఠాకు సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు.

ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు కస్టడీ పూర్తి

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు మూడు రోజుల పోలీసు కస్టడీ శుక్రవారంతో ముగిసింది. మూడు రోజుల విచారణలో ఉమామహేశ్వర్‌రావు చాలా ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి అతడిని కస్టడీకి తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిసింది.

సమావేశంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు

బక్రీద్ సందర్భంగా చెక్‌పోస్టులు

అక్రమ పశు రవాణాను అడ్డుకుంటాం
ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, మే 31 (నమస్తే తెలంగాణ): నగర పోలీసు కమిషనరేట్ పరిధి.. చుట్టుపక్కల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, అక్రమ పశురవాణాను అడ్డుకుంటామని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీసులతో పాటు జీహెచ్ఎంసీ , ట్రాన్స్‌పోర్టు విభాగాలతో శుక్రవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా పశువులను స్లాటర్‌కు తరలించవద్దని, అందుకు విరుద్ధంగా పశువులను రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి, పశువులను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన గోశాలకు తరలిస్తామని సీపీ తెలిపారు. ప్రజలు ఎవరు కూడా సొంతంగా వాహనాలను ఆపి తనిఖీలు చేయవద్దని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. పశు సంవర్ధక శాఖ, జీహెచ్ఎంసీ నుంచి వెటర్నరీ వైద్యులను చెక్‌పోస్టుల వద్ద అందుబాటులో ఉంచాలని సీపీ కోరారు. బక్రీద్ సందర్భంగా పరిసరాలు శుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఆర్టీఏ అధికారులు తగిన వాహనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, వెటర్నరీ అండ్ పశు సంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ మల్లేశ్వరి, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పటిష్టమైన ట్రాఫిక్ భద్రతా ఏర్పాట్లు

ట్రాఫిక్ అదనపు డీసీపీ రంగారావు

బేగంపేట, మే 31: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పటిష్టమైన ట్రాఫిక్ భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాఫిక్ అదనపు డీసీపీ రంగారావు తెలిపారు. శుక్రవారం ఆయన బేగంపేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీఎం వాహనాలకు మాత్రమే పరేడ్ మైదానం వద్ద పార్కింగ్ వసతి కల్పిస్తున్నామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచే వచ్చే సుమారు 300 వాహనాలకు సమీపంలోనే పార్కింగ్ స్థలం కేటాయించామన్నారు. జింఖానా మైదానంలో ఎమ్మెల్యేలు, అమరవీరుల కుటుంబాల వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఉంటుందని తెలిపారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో ఎస్‌బీఐ, వైఎంసీఏ, సీటీవో, తాడ్‌బండ్ క్రాస్ రోడ్డులో దారి మళ్లింపు ఉంటుందన్నారు. ఈ బందోబస్తులో నలుగురు ఏసీపీలు, 24 మంది ఇన్‌స్పెక్టర్లు, 450 మంది ట్రాఫిక్ సిబ్బంది పాల్గొంటారని రంగారావు తెలిపారు. వాహనదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ అదనపు డీసీపీ రంగారావు

'వీడియోలు లైక్ అండ్ షేర్ చేస్తే డబ్బులు' అంటూ..

డబ్బులు కాజేసిన సైబర్ ముఠా

బంజారాహిల్స్, మే 31: వీడియోలు లైక్ చేసి షేర్ చేయడం ద్వారా డబ్బులు సంపాదించవచ్చంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు మోసానికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 11లో నివాసముంటున్న శివ వరప్రసాద్‌కు ఇటీవల వాట్సాప్‌లో ఓ మెసేజ్ వచ్చింది. టెలిగ్రామ్ ద్వారా తాము పంపించే వీడియోలను లైక్ చేయడంతో పాటు వేర్వేరు గ్రూపుల్లో షేర్ చేయడం ద్వారా ఇంట్లో ఉండి డబ్బులు సంపాదించవచ్చని సైబర్ నేరగాళ్లు నమ్మబలికారు. దీనికోసం ముందుగా కొంత డబ్బును పెట్టుబడిగా పెట్టాలంటూ.. రెండు దఫాలుగా మొత్తం రూ.42వేలు వసూలు చేశారు. అయితే, ఎన్ని వీడియోలు షేర్ చేసినా లాభం ఇవ్వకపోగా.. మరో రూ.50వేలు పంపిస్తే ఆదాయం వస్తుందని బుకాయించారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY
★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA., MCA., B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. నెలరోజుల్లో పరీక్షలు. 8866977112, 339. NT-334129

INSURANCE ADVISOR
★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377. NT-334106

RENT OR LEASE
★Office Area: 1200 Sft. Cabins, 2 Meeting Room 1, (10 Seating Capacity) Staff Seating open area, (7 Seating Capacity) Furniture included. Cabin Tables and Chairs, Meeting Table and Chairs, Staff 'Working Station and Chairs Electronic Equipment: 3 Air Conditioners Washrooms: 2 Floor: Ground Floor Area: Street No. 15, Himayatnagar. Contract No. 9290862314. NT-333503

PLOT FOR SALE

★6,50,000/- రూ.లకే 242 చ॥గ॥ 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లచెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం॥ Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585. NT-327644
★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858
★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393
★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

LAND FOR SALE
★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

FLAT FOR SALE

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

HOUSES AND FLATS
★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-327640

WANTED
★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016
★Wanted Marketing Team Associates to sell Plots, Flats Villas in Hyderabad & Mumbai Highway. No Salary, Good Commission Monthly Bonazas. Hard work interest Serious people only call: 7416613247, 9394853247. NT-327623
★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996. NT-334139
★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804. NT-311995
★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629
★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-327724-All

CHANGE OF NAME
★I, AYESHA FATIMA, W/o. Mohammed Yousuf, R/o. H.No. 2-2-12/1, Block B-60, Durga Bai Deshmukh Colony, Shivam Road, Hyderabad, T.S-500 007. After Marriage Changed My Name from "MARIA SHERLY" to "AYESHA FATIMA" which is My after Marriage Name. I hereby declare that Changed My Name as 'MARIA SHERLY', W/o. Mohammed Yousuf which is my before Marriage Name. NT-Rajesh
★I, MUTHYAM SHARADA, W/o. Vijaya Bhaskara Reddy Yeruva, R/o. Flat No. 4B, SSM Arcade Rock Town, Goteti Function Hall, L.B. Nagar, Hyderabad-500 074, T.S., have Changed My Name from SHARADA REDDY YERUVA to MUTHYAM SHARADA. NT-333866

CHANGE OF NAME
★I, VINODA KHANDRE (New Name), W/o. Late Vijay Kumar Khandre, Aged about 55 years, Previously called E.VINODA KUMARI (Old Name), Resident of H.No. 3-6-416/2/1, Flat No. 4A, Gruha Shilpi Towers, Street No. 4, Near Satya Kidney Center, Himayathnagar, Hyderabad-500 029, Telangana, Solemnly declare, that for and on behalf of myself and My Husband, Children and remitter issue, I wholly renounce / relinquish and abandon the use of my former Name of E.VINODA KUMARI and in place thereof, I do hereby assume from this date the Name / Surname VINODA KHANDRE. So, I henceforth be called as VINODA KHANDRE only. NT-333511
★I, PRATTI SUMAN, S/o. Pratti Rambabu, R/o. Flat No. 302, Mayuri Estates, KPHB Colony, Kukatpally, Hyd. Changed My Son Name PRATTI SHRIYANSH SAI to PRATTI SHASHANK SAI for all Record purpose. NT-943
★I, T SRINIVAS RAO, S/o. Ranga Rao Tummala, R/o. H.No. 5-1/42, 5-1/42, Sri Vinayaka Colony, Meerpet, Saroornagar, R.R. Dist., Telangana-500 097. Changed My Name as TUMMALA SREENIVASA RAO. NT-327725
★I, PISATI RAVINDAR, S/o. Satyanarayana Reddy Pisati, R/o. H.No. 17-1-382/B/91, Bhanu Nagar, Champapet, Karmanghat, Vaishalinagar, Ranga Reddy District-500 079, Telangana. Changed My Name as PISATI RAVINDAR REDDY. NT-327725
★I, T V L RAJESHWARI T V PRASADRAO, D/o. Vara Prasad Rao Teeda, R/o. H.No. 29-1505/4/1, Road No. 1, West Kakatiya Nagar, Naredmet Old PS, Rachakonda, Medchal, Telangana. Changed My Name as VENKATA LAXMI RAJESHWARI TEEDA. NT-327725
★I, RANJIT BALWANTRAJ, S/o. Balwantraj, R/o. H.No. 4-8-408, 1st Floor, Jambagh, Behind Ram Mandir, Gowli Guda, Hyderabad-500 012, Telangana. Changed My Name as RANJIT RAJPUROHIT. NT-327725

LOST
★I, K. KASTURI, W/o. KL. Satyanarayan, R/o. 1-4-586/1, Indira Nagar, Musheerabad, Hyderabad-20. Lost My Original Passport No. N3484852, while shifting house. If found, please Contact: 9704784292. NT-327655
★I, J v n s Murthy, S/o. Late Sobhanachalam, R/o. H.No. 5-4-674/2, Road No. 17, Kamalanagar, Vanasthalipuram, R.R. Dist., T.S. I Lost My Original Document Number: 11131 / 2015 and Link Document No: 660 / 1985, Sy.No. 449, A/c 2.08 gts., out of Ac. 0.28 gts. and Sy.No. 450, 0.37 gts., out of 0.12 gts., totally Ac. 1-00 gts. it is equivalent to 0.40 Hectors at Chinthapatla Village, My Documents missing while I was shifting My Residence from Hill Colony to Kamalanagar, Vanasthalipuram. If anyone found, please Contact: 8897108585. NT-333865

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205